క్లుప్తంగా

స్నేహితుల సాయం



పాలకుర్తి టౌన్: మండల కేంద్రానికి చెందిన పెద్దూరి అశోక్ ఇటీవల మృతి చెందాడు. కాగా, అశోక్ స్నేహితులు బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించి రూ.2 లక్షల సాయం అందజేశారు. భిక్షపతి, యాకస్వామి, శ్రీనివాస్, నాగరాజు, యాకాంతరావు తదితరులు ఉన్నారు.

రిసెప్షన్‌కు వెళ్తూ.. అనంతలోకాలకు

- రోడ్డు ప్రమాదంలో భర్త మృతి, భార్య పరిస్థితి విషమం



వెంకన్న(ఫైల్)

కొడకండ్ల : బంధువుల వివాహ రిసెప్షన్‌కు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా భార్యకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం రాత్రి మండల పరిధి మైదంచెరువుతండా జీపీ శివారులో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. సూర్యాపేట జిల్లా తిర్మలగిరి మండలం తాటిపాములకు చెందిన వనమాల వెంకన్న, వాణి దంపతులు తిర్మలగిరి మండలకేంద్రంలో బంధువుల వివాహ రిసెప్షన్‌కు బైక్‌పై బయలుదేరారు. మార్గమధ్యలో మైదంచెరువుతండా శివారున ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో వెంకన్న(38) అక్కడిక్కడే మృతి చెందగా.. తీవ్ర గాయాలైన వాణి పరిస్థితి విషమంగా ఉండడంతో తిర్మలగిరి ఆస్పత్రికి తరలించారు. మృతుడు వెంకన్న లారీ డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. వారికి ఇద్దరు కుమారులున్నారు.

కౌలు రైతు మృతి

జఫర్‌గఢ్: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని తీవ్రంగా గాయపడి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కౌలురైతు గురువారం మృతి చెందాడు. ఎస్సై రామ్‌చరణ్, తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అల్వార్‌బండాతండా (శంకర్‌తండాకు) చెందిన కౌలు రైతు బానోత్ లక్కు (72) గ్రామానికి చెందిన ఓ రైతు భూమిని కౌలుకు తీసుకుని వరి సాగు చేశాడు. కోతమిషన్‌తో పంట కోపించాడు. ఈ నెల 19న మధ్యాహ్నం వరికొయ్యలకు లక్కు నిప్పంటించాడు. ఒక్కసారిగా మంటలు వ్యాపించి అతనికి అంటుకోవడంతో తోటి రైతులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ లక్కు మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

కెనాల్‌లో మృతదేహం లభ్యం

జనగామ: జిల్లా కేంద్రం కలెక్టరేట్ ఏరియా సూర్యాపేటరోడ్డులోని కెనాల్‌లో ఓ యువకుడి మృతదేహం లభ్యమైన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. సీఐ దామోదర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా నాదెండ్ల గ్రామానికి చెందిన పరకాల శ్రీనివాసరావు కుమారుడు సాయి చరణ్(20) జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కెనాల్ జంక్షన్ ప్రాంతంలో మృతదేహం ఉన్నట్లు సమాచారం అందుకుని ఎస్సై రాజేష్‌తో కలిసి సీఐ అక్కడకు వెళ్లారు. మొదటగా గుర్తు తెలియని వ్యక్తిగా సోషల్ మీడియాలో ప్రచారం చేయగా ఆచూకీ లభించింది. పల్నాడు జిల్లాలోని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పోస్టుమార్టం గదిలో భద్రపరిచారు. యువకుడు కెనాల్ వద్దకు ఎందుకు వెళ్లాడు. ప్రమాదానికి గల కారణాలు కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాత తెలియాల్సి ఉంది.

యువకుడి ఆత్మహత్య

లింగాలఘణపురం: వనపర్తికి చెందిన క్లోం నర్సింహులు (38) గురువారం కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్త ల మధ్య గొడవలు జరగడంతో ఈ నెల 18న అతని భార్య 100కు కాల్ చేయగా సమాచారం అందుకున్న పోలీసులు ఇంటికి వెళ్లి అతనితో మాట్లాడినట్లు సమాచారం. అప్పటి వరకు అయ్యప్ప మాలధారణ దీక్షలో ఉన్న నర్సింహులు మరుసటి రోజే మాల తీసేసినట్లు తెలిసింది. మాలధారణ తీసేసిన రెండు రోజులకే ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

రైలు నుంచి జారిపడి మహిళకు తీవ్ర గాయాలు

రఘునాథపల్లి: రైలు నుంచి జారి పడి ఓ మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన రఘునాథపల్లి రైల్వే స్టేషన్‌లో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మడల కేంద్రానికి చెందిన చింతకింది ఐశ్వర్య సికింద్రాబాద్‌కు వెళ్లేందుకు రఘునాథపల్లి రైల్వేస్టేషన్‌లో పుష్‌పుల్ రైలెక్కింది. రైలు కదులుతున్న సమయంలో ప్రమాదవశాత్తు జారి కిందపడింది. దీంతో రెండు కాళ్లు విరిగి పోయాయి. సమాచారం అందుకున్న జఫర్‌గఢ్ 108 వాహనం సకాలంలో చేరుకుని గాయపడిన ఐశ్వర్యకు పైలట్ రాజిరెడ్డి, ఈఎంటీ శ్రీనివాస్‌లు రక్తస్రావం జరుగకుండా వైద్య సేవలు అందించి జనగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

లింకు రోడ్డు బీటీగా మారేదెప్పుడో?

- ఏళ్లు గడుస్తున్నా నిర్మాణానికి నోచుకోని పరిస్థితి
- తమ్మడపల్లి (ఐ) రోడ్డు నిర్మాణంతో తగ్గనున్న ప్రయాణ భారం



తమ్మడపల్లి(ఐ) మీదుగా ఉన్న లింకు రోడ్డు



చెరువు మత్తడి వద్ద భారీగా కోతకు గురైన లింకు రోడ్డు

జఫర్‌గఢ్: తమ్మడపల్లి (ఐ) లింకు రోడ్డును బీటీగా మార్చాలని ఈ ప్రాంత రైతులు, ప్రజలు కోరుతున్నప్పటికీ నిర్మాణానికి మాత్రం నోచుకోవడం లేదు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రజల ఆశలు నిరాశలు అవుతున్నాయి. మండలంలోని తమ్మడపల్లి(ఐ) గ్రామం మీదుగా కోనాయిచలం శివారు–దుర్గ్యాతండా గ్రామ శివారు కస్నతండాను అనుకొని ఉప్పుగల్లు ఆకేరు వాగు బ్రిడ్జి ప్రధాన రోడ్డు వరకు ఈ రహదారి ఉంది. ఈ రోడ్డును బీటీగా మార్చినట్లయితే ప్రయాణికులకు కిలోమీటర్ల మేర ప్రయాణ వ్యయం తగ్గడంతో పాటు కాజీపేట, హనుమకొండ, వరంగల్ తదితర పట్టణ ప్రాంతాలకు సులభంగా చేరుకోవచ్చు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువు కట్ట మత్తడి వద్ద నుంచి ఉప్పుగల్లు ప్రధాన రహదారి వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మించారు. కానీ వర్షానికి చెరువు మత్తడి ఉధృతితో రోడ్డు భారీగా కోతకు గురైంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రహదారిని బీటీగా మార్చి మధ్య మధ్యలో కల్వర్టులు నిర్మిస్తే రోడ్డు దెబ్బతినకుండా ఉండడంతో పాటు ప్రయాణికులకు, రైతులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇదే విషయాన్ని పలుమార్లు ప్రజాప్రతినిధులతో పాటు సంబంధింత అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డును బీటీగా మార్చి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాన్ని కల్పించాలని వారు కోరుతున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు



తమ్మడపల్లి (ఐ) గ్రామం మీదుగా ఉన్న లింకు రోడ్డును బీటీగా మార్చే విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. గత ప్రభుత్వ హయాంలో చెరువు మత్తడి నుంచి ఉప్పుగల్లు ప్రధాన రోడ్డు వరకు ఫార్మేషన్ రోడ్డును నిర్మించారు. కానీ వర్షాలకు కొంత భాగం రోడ్డు భారీగా కోతకు గురైంది. దీంతో ఈ రహదారి గుండా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది.

– నల్లబీట్ల అశోక్ తమ్మడపల్లి (ఐ)

పొలాల వద్దకు వెళ్లలేని పరిస్థితి



ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉన్న తమ్మడపల్లి (ఐ) లింకు రోడ్డును ఎవరూ పట్టించుకోవడం లేదు. లింకు రోడ్డును బీటీగా మార్చాలని ఎన్నో ఏళ్లుగా ప్రజాప్రతినిధులు, అధికారులను కోరుతున్నా స్పందించడం లేదు. గత ప్రభుత్వంలో కొంత దూరం రోడ్డును నిర్మించినప్పటికీ వర్షాలకు కొంత భాగం కొట్టుకుపోయింది. దీంతో రైతులుపొలాల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది.

– నీల నర్సయ్య, గ్రామ వాసి

నేరాల నియంత్రణకు సహకరించాలి



మాట్లాడుతున్న సీఐ వేణు

స్టేషన్‌ఘన్‌పూర్: సమాజంలో జరుగుతున్న నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా పోలీసులకు సహకరించాలని, అందరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ జి.వేణు అన్నారు. ఇటీవల రాయపర్తి బ్యాంకు దోపిడీ నేపథ్యంలో స్థానిక సీఐ, ఎస్సైలు గురువారం ఘన్‌పూర్‌లోని బ్యాంకులను సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్లు, సిబ్బందితో మాట్లాడారు. బ్యాంకులలో సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేస్తున్నాయా, లాకర్లు భద్రంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండాలని, అవి పనిచేసేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నగల వ్యాపారులతో సమావేశం

స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని నగల వ్యాపారులతో సీఐ గురువారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జ్యువెలరీ షాపుల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. ఎవరైనా షాపుల్లో బంగారం, వెండి అమ్మేందుకు అనుమానాస్పదంగా వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఎస్సైలు వినయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు రూ.5వేల కోట్లు కేటాయించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించడంతో పాటు టాడి కార్పొరేషన్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల రఘురాములుగౌడ్ కోరారు. ఈనెల 30న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కేజీకేఎస్ జిల్లా సదస్సును పురస్కరించుకుని మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం కేజీకేఎస్ గ్రామస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా కేజీకేఎస్ జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రఘురాములు మాట్లాడారు. కల్లుగీత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కేజీకేఎస్ ఆవిర్భవించిందన్నారు. ఈనెల 30న జనగామలోని గాయత్రి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే కేజీకేఎస్ జిల్లా సదస్సుకు గీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. కొత్తపల్లి గీత సొసైటీ అధ్యక్షుడు బూరు వెంకటేశ్వర్లు, గట్టు చిన్న కుమార్, సతీష్, మల్లేష్, బాలరాజు, కుమార్, రవి, యాదగిరి, రమేష్, యాదగిరి పాల్గొన్నారు.

సదస్సుకు ఆహ్వానం

దేవరుప్పుల: ఈనెల 30న జిల్లా కేంద్రంలో కేజీకేఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం పదేండ్ల ప్రయాణం పేరుతో నిర్వహిస్తున్న జిల్లా సదస్సుకు రావాలని గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు, బీఆర్‌ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్‌ని హైదరాబాద్‌లో తన నివాసంలో కలిసి కోరారు. జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్దె వెంకటమల్లయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా మత్స్యకారుల దినోత్సవం



స్టేషన్‌ఘన్‌పూర్: వేడుకల్లో ముదిరాజ్ మత్స్యకార్మికుల సంఘం నాయకులు



తరిగొప్పులలో..



పాలకుర్తిలో..



చిల్పూరు: లింగంపల్లిలో.. ఊరడి రవి

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ముదిరాజ్‌లు, మత్స్యకారుల ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో జెండాను ఆవిష్కరించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్‌లు సంఘటితమై అన్నిరంగాలలో రాణించాలని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



నర్మెట: జెండాను ఆష్కరిస్తున్న మధుసూదన్



చిల్పూరు: చిన్నపెండ్యాలలో.. నీల రాజు

‘బీసీ–ఈ’లోకి మార్చాలి

జనగామ: అర్హులైన ముస్లింలను బీసీ–ఈలోకి మార్చి రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని జనగామ జామియా మజీద్ అధ్యక్షుడు మసిఉర్ రెహమాన్ జాకీర్ సాబ్ కోరారు. ఈ మేరకు గురువారం హనుమకొండ కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల ప్రత్యేక కమిషన్ చైర్మన్ డాక్టర్ బూసాని వెంకటేశ్వర్ రావుకు వినతి చేశారు. అలాగే ముస్లింలకు నాన్ క్రిమిలేయర్ సర్టి ఫికెట్ ఇచ్చేలా చూడాలని విన్నవించారు. దీంతో పాటు సయ్యద్, ఖాన్, పఠాన్, ఇతర ముస్లింలను బీసీ–ఈలో చేర్చి న్యాయం చేయాలన్నారు.



వినతిపత్రం ఇసుస్తున్న రెహమాన్

చెకుముకితో విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం



జనగామ రూరల్: జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

స్టేషన్‌ఘన్‌పూర్: చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టుల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెంపొందుతుందని మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య అన్నారు. జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ చిక్కుడు శ్రీనివాస్ అధ్యక్షతన మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు మండలంలోని శివునిపల్లి జెడ్పీఎస్‌ఎస్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడారు. టాలెంట్ టెస్టుకు మండలంలోని 18 పాఠశాలల నుంచి 60 మంది విద్యార్థులు హాజరయ్యారని, మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు జిల్లాస్థాయి టాలెంట్ టెస్టుకు ఎంపికవుతారన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కాంప్లెక్స్‌పాఠశాల హెచ్‌ఎంలు కె.రమేష్, సంపత్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు శ్రీనాథ్, ఉపాధ్యాయులు రంజిత్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమాజంలో మూఢనమ్మకాలను పారద్రోలాలి

జనగామ రూరల్: సమాజాభివృద్ధికి ఆటంకంగా మారిన మూఢనమ్మకాలను పారద్రోలడంలో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని మండల విద్యాధికారి రాజేందర్, డాక్టర్ వంశీ అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పలు పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారిని జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమాదేవి యువన్ , మండల కన్వీనర్ మర్రెడ్డి, డౌగ్లస్ స్కూల్ కరెస్పాండెంట్ జాయ్ డేవిడ్, పుల్లా రెడ్డి పాల్గొన్నారు.

అభినందనీయం

లింగాలఘణపురం: విద్యార్థి దశ నుంచి పిల్లల్లో శాస్త్రీయ విజ్ఞానం అలవరచడంలో జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని ఎస్సై శ్రావణ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సై ముఖ్యఅతిథిగా మాట్లాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసాచారి మాట్లాడారు. ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, ఎంఈఓ విష్ణుమూర్తి, జన విజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, హెడ్మాస్టర్ విద్యారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్స్‌తోనే అభివృద్ధి

నర్మెట: మానవ జీవితం సైన్స్‌తో ముడిపడి ఉందని జనంకోసం, ప్రగతి కోసం, స్వీయ రక్షణ కోసం అనే నినాదంతో జనవిజ్ఞాన వేదిక పనిచేస్తుందని ఎంపీడీఓ బి.అరవింద్ చౌదరి అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారు. కార్యక్రమంలో ఎంఈఓ ఐలయ్య, హెచ్‌ఎం వేణు, వేదిక పరిశీలకుడు సత్తయ్య (బయోసైన్స్), మండల కన్వీనర్ అంజనేయా చారి తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో ప్రతిభను కనబర్చాలి

జఫర్‌గఢ్: చదువులో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నిర్వహిస్తున్న పోటీ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభను కనబర్చాలని స్థానిక ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం గోపిరెడ్డి పద్మ కోరారు. జన విజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీలను నిర్వహించారు. కాగా, పరీక్షలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు బహుమతులు అందజేశారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: సమాజ పురోభివృద్ధికి ఆటంకంగా మారిన మూఢనమ్మకాలను పారద్రోలడంలో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని మండల విద్యాధికారి ఇర్రి వెంకట్‌రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ సృజన అన్నారు. మండల కేంద్రంలోని సెకండరీ పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పోటీలను మండల కన్వీనర్ నర్సింహారావు అధ్యక్షతన నిర్వహించారు. హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్, జనవిజ్ఞాన బాధ్యులు బాల్‌రాజు, సుధీర్, టీచర్లు పాల్గొన్నారు.

విజ్ఞానంతోనే వికసించు జగత్తు

తరిగొప్పుల: విజ్ఞానంతోనే ఈ జగత్తు వికసిస్తుందని మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి అన్నారు. మండల కేంద్రంలోని సెకండరీ పాఠశాల హెచ్‌ఎం రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలోని పలు పాఠశాలల్లో చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలను నిర్వహించామన్నారు. ఈ పాఠశాలలో కొన్ని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. టీచర్లు ఖాదర్, శోభారాణి, మధు, రమేష భాస్కర్, జోసెఫ్‌బేబీ, యూసుఫ్‌పాషా, పద్మ, శ్రీనివాస్ ఉన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జెడ్పీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలను తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంప్లెక్సు ఉపాధ్యాయులు పి.రమేశ్, జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ నీలకంఠం, శ్రీహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

దేవరుప్పుల: మండల కేంద్రంలోని కామారెడ్డి హైస్కూల్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని ఎంఈఓ కళావతి తెలిపారు.

అనుమతులు రద్దు చేయండి

జనగామ: జనగామ మండలం ఎల్లంల గ్రామం నుంచి మొరం తరలింపునకు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేసి, గ్రామాన్ని కాపాడాలని ఎర్ర వినోద్ కుమార్ కోరారు. ఈ మేరకు గురువారం మైనింగ్ అధికారులకు వినతి పత్రం అందజేశారు.

తిరుమలనాథస్వామిని దర్శించుకున్న ఆర్డీఓ

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్‌కేంద్రలోని తిరుమలనాథ స్వామి దేవాలయాన్ని ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయంలో తిరుమలనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఈనెల 25,26,27వ తేదీల్లో నిర్వహించనున్న స్వామివారి పవిత్రోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని నియోజవకర్గ ఓటరు నమోదు అధికారి, ఆర్డీఓ డీఎస్ వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23, 24వ తేదీల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఉంటుందని, అర్హులైన నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2025 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండేవారు, ఇప్పటికే పద్దెనిమిది సంవత్సరాల వయస్సు ఉన్న వారు నూతనంగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు.

బస్సు సౌకర్యం కల్పించండి

బచ్చన్నపేట: మండలంలోని మన్‌సాన్‌పల్లి, సాల్వాపూర్, లింగంపల్లి, పడమటికేశ్వాపూర్ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కలించాలని నాయకుడు గీస సందీప్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ వందలాది మంది విద్యార్థులు నిత్యం కళాశాలలు, పాఠశాలలకు వెళ్తుంటారు కావున వారికి సమయానుకూలంగా బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాలు, ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం సురక్షితం కాదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కళాక్షేత్రంలో రంగస్థల పద్యం ఆలపించిన రవి



చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడేనికి చెందిన నాటక సమాజాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి రవీందర్ కాళోజీ కళాక్షేత్రంలో రంగస్థల పద్యం ఆలపించారు. గత రెండు రోజుల క్రితం సీఎం రేవంత్‌రెడ్డి ఈకళా క్షేత్రాన్ని ప్రారంభించగా, కాళోజీ ఫౌండేషన్ వారు కవి సమ్మేళనం నిర్వహించారు. కాగా, గురువారం రవీందర్‌కు అవకాశం రాగా పద్యాన్ని ఆలపించారు.

విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు

బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేసినట్లు హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం గ్రామానికి చెందిన కాపర్తి చంద్రశేఖర్ కూతురు సహస్ర పుట్టిన రోజు సందర్భంగా అతిథి భోజనం ఏర్పాటు చేశారని, అలాగే పండ్లు, స్వీట్లు కూడా పంపిణీ చేశారన్నారు. పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ పరీక్షలు

రఘునాథపల్లి: మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో గురువారం ఉచిత మధుమేహ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ కార్యదర్శి కరింకొండ ప్రదీప్, కోశాధికారి కోళ్ల రాజుగౌడ్, పూర్వ లయన్స్ అధ్యక్షులు పండి శంకర్‌రెడ్డి, మంచోజు లక్ష్మినారాయణ, క్లబ్ సభ్యులు బైరగోని నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

డెడికేటెడ్ కమిషన్ బృందానికి వినతి

లింగాలఘణపురం: బీసీ డెడికేటెడ్ కమిషన్ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల్లో జనాభా ప్రాతిపదికన రిజరేషన్లు అనే అంశంపై బహిరంగ విచారణలో గురువారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి వినతి పత్రం అందజేశారు. అన్ని రంగాల్లో వెనుకబడిన బీసీలకు విద్య, వైద్యం, ఉద్యోగ రంగాల్లో న్యాయం చేయాలని, కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అదే విధంగా చట్టసభలో జనాభా దామాషా ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

లింగాలఘణపురం: మండలంలోని అన్ని గ్రామాల్లో సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మండల కార్యదర్శి సదానందం కోరారు. గురువారం మండలంలోని క్లోంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజర మాట్లాడారు. సీపీఐ వందేళ్ల చరిత్రలో పేద పక్షాన నిలబడిన చేసిన పోరాటాలు ప్రజలకు వివరించాలని, పేదలకు న్యాయం ఎర్రజెండా పార్టీ సీపీఐతోనే సాధ్యమవుతుందని అన్నారు. రవి, రాజు, కనకరాజు, నరేశ్, అబ్బయ్య, యాదగిరి, హరీశ్ పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డును ఆపాలని ఆందోళన



బచ్చన్నపేట: మండల కేంద్రంలో పలువురు ప్లాట్లు, భూముల గుండా బైపాస్ రోడ్డు వెళ్లకుండా ఆపాలంటూ బైపాస్ బాధితులు కోరారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో టెంట్ వేసి నిరసన తెలియజేశారు. బైపాస్ బాధితులు జిల్లా బుచ్చయ్య, రవి, వెంకట్‌రెడ్డి, భాస్కర్, మల్లయ్య, కిష్టయ్య, రమేష్, కనుకయ్య , శకుంతల పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామాల్లో భారతీయ జనతా పార్టీని మరింతగా బలోపేతం చేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేశ్ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రమణ ఆధ్వర్యంలో గురువారం పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, రడపాక ప్రదీప్, కందిమల్ల కృష్ణమూర్తి, గోనెల శ్రీను, ఆరూరి జయప్రకాష్, శివకృష్ణ, రమేశ్, సందీప్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు చేస్తే సహించేది లేదు

పాలకుర్తి: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తే సహించేది లేదని మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. గురువారం మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నిక హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. సహకార సొసైటీ అధ్యక్షుడు బొబ్బాల అశోక్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, కడుదుల కర్నాకర్ రెడ్డి, గోపి ఉన్నారు.

అవగాహన

జనగామ రూరల్: పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో మిషన్ పరివర్తన అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం డ్రగ్స్‌పై కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సుమన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వాసునాయక్ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని కాబట్టి, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. హెచ్‌ఎం లచ్చిరాం, బి.వాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధ్యతగా మెలగాలి

లింగాలఘణపురం: విద్యార్థులు సమాజంలో బాధ్యతగా మెలగాలని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజినల్ చైర్‌పర్సన్ చందుపట్ల రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చీటూరు ఉన్నత పాఠశాలలోని 116 మంది విద్యార్థులకు క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం నర్సింహులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రవీందర్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరి, సతీష్, రవినాయక్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఎన్నిక

నర్మెట: ఉమ్మడి మండలాల వ్యాన్ ఓనర్స్(డీసీఎం) అసోసియేషన్ అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన పులి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బూస చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు రాజు, గౌరవ అధ్యక్షుడిగా పాండ్యాల వెంకట నారాయణ, సలహాదారులుగా తాటికాయల రాజు, బొమ్మెన మహేందర్ ఉల్లెంగుల సంపత్, లింగాల యాదగిరి, ప్రవీణ్, గంపల కృష్ణారెడ్డి, చిలువేరు కళింగ రాజు ఎన్నికయ్యారు.

శంకరయ్య మృతి పార్టీకి తీరని లోటు

జనగామ రూరల్: నామాల శంకరయ్య మృతి సీపీఎంకు తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి అన్నారు. గురువారం మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, ఆయన మృతదేహంపై నాయకులు జెండా కప్పి నివాళులర్పించారు ఉపేందర్, బూడిద గోపి, సికిందర్, సూరి, జగన్ ఉన్నారు.

ఉసిరి చెట్టుకు పూజలు

దేవరుప్పుల: కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని ఉసిరి చెట్టుకు ఆర్యవైశ్య సంఘ అనుబంధ వనితా సంఘం మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఉసిరిచెట్టు ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

నివాళి



రఘునాథపల్లి: ఫతేషాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు యామంకి శ్రీనివాస్ (58) అనారోగ్యంతో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కాగా, సమాచారం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, గొట్టం భాస్కర్‌రెడ్డి, తోటకూరి రమేష్, ఎండీ హయతలీ తదితరులు మృతదేహాన్నిసందర్శించి నివాళులర్పించారు.

రజకసంఘం నాయకుల..

శ్రీనివాస్ మృతదేహాన్ని జిల్లా, మండల రజక సంఘం నాయకులు సందర్శించి నివాళులర్పించి బాధిత కుటుబీకులను పరామర్శించారు. చిట్యాల యాకయ్య, కొలిపాక నరసింహులు, సారయ్య, సాంబరాజు శ్రీనివాస్, కరుణాకర్ ఉన్నారు.